

# నిర్ణయం

ఐ.వి.ఎస్. అచ్యుతవల్లి

"మళ్లీ ఒకసారి ఆలోచించు ఇంత ఇంటిలో ఒక్కదానివీ ఉండటం, నీకు బాగావున్నా దూరాన్నా వున్న మా మనస్సుకి మటుకు ఏమితోచదు" అన్నాడు రాజా.

"అయినా నలుగురు అన్నదమ్ములం. రథచక్రాల్లా వున్నాం. ఇంతమందీ వుండి ఎవరి దయాధర్మాలతోను నీవు వంటరిగా వుండటం మాకు ఏమంత గౌరవప్రదం? అంతా సుఖంగా సంసారాలు చేసుకుంటున్నాము. నీ గురించే మాకు నిత్యం ఆలోచనగా వుంటుంది మీ వదిన అయితే అయ్యో, ఆడపిల్లను కంటికి రెప్పలా చూసుకోవాలి. ఆవిడరారు. మీరు వెళ్ళరు! అని ఒకటే బాధపడుతూ వుంటుంది" అన్నాడు గజపతి. పాపం అతనికి కళ్ళమ్మట నీళ్లు కూడా వచ్చేయి.

"నీకు చిన్నప్పటినుంచీ మంకుతనం ఎక్కువ! ఎన్నిసార్లు నీ ఇంటిచుట్టు కుక్కలా తిరిగాను! పిల్లలకి పెళ్ళిళ్ళు చేసాను. వడుగులు చేసాను. ఒక్కనాడన్నా వచ్చి కలకల్లాడుతూ నా నట్టింట తిరిగి వెళ్లావా! ఆడబిడ్డకు పసుపు కుంకుమ ఇచ్చుకునే యోగ్యత మాకు కలిగించేవా? చెప్పు! నీ పంతం నీది! అమ్మా నాన్నా నిన్నాలా ముద్దుచేసి పాడు చేసారు. నిన్ననవలసిన పని ఏముంది?" అన్నాడు యోగీశం. చిట్టిబాబు ఏమీ మాట్లాడకుండా అన్నల బులిబుచ్చికం మాటలన్నీ శ్రద్ధగా చెవులు దురబెట్టుకుని వింటున్నాడు. అన్నిటికీ మౌనమే భూషణంగా భావించి వూరుకుంది విమల. తనకి నలుగురు అన్నలున్నారు. ముగ్గురు అక్కలున్నారు. తల్లి తండ్రి వుండేవారు. మరీ సంపన్నులు కాకపోయినా చేతికీ నోటికీ అందేపాటి వనరులుండే కుటుంబం వాళ్ళది. అన్నా తమ్ములు నలుగురూ. ఇంచుమించు నెలరోజుల నించీ తన ఇంటికొనే వుంటున్నారు. వేళకు కాఫీ ఫలహారాలు, స్నానానికి వేణ్ణీళ్ళు, భోజనాలలోకి వాళ్ళకి నచ్చిన కూరగాయలూ అని వంటవాడికి పనివాళ్ళకి చెప్పి అమరించుకుంటున్నారు. దేనికీ కాదనలేదు విమల. ముప్పయ్ సంవత్సరాలకి తిరిగి తన రక్తం పంచుకు పుట్టిన సోదరులు తన ఉనికిని గుర్తించి వచ్చేరు. అది తనకి సంతోషదాయకంగానే వుంది. వాళ్ళు యదేచ్ఛగా రావచ్చు పోవచ్చును కాని తప్పంతా తనదిగా అనటం, తమకి ముప్పయ్ సంవత్సరాల నాడు లేని బాధ్యత ప్రేమ అనురాగం

ఇప్పుడు వరదవెల్లువలా ఉప్పొంగి పోతున్నాయనటం ఆమెకి కంటగింపుగా వున్నాయి. కాని వాళ్ళని గట్టిగా ఎదిరించి ఒంటరిగా నిలబడకలిగే స్తోమతు ఇప్పుడు విమలకి లేదు. ఇన్నాళ్ళుగా తనని గొడుగులా కాపాడిన పన్నాలాల్ "జయాభాభి" ఉత్తరాదికి వెళ్ళిపోయేరు. తనని వచ్చేయమన్నారు. కాని ఎందుకనో విమలకు మరీ ఉత్తరాదికి వెళ్ళిపోవటం ఇష్టం కాలేదు. అర్థశతం దాటిన వయసు. ఇప్పుడు ఆమెకి పురుషుల మన్మథ బాణాలు తగుల్తాయనే బాధ లేదు. వస్తువాహనాలన్నీ బాంక్ లాకర్స్‌లో పదిలపర్చుకుంది. కనుక దొంగలబాధ అంతకన్నా లేదు. ఇంటి నిండా అల్యూమినియం పాత్రలు. గాజు ప్లేట్లు తప్ప విలువయిన వెండి, ఇత్తడి, కంచుపాత్రాలు లేవు. నమ్మకమయిన పనివాళ్ళు తన సంసారాన్ని పదిలంగా నిర్వహించుకు వస్తొన్నారు. ఇంక ఈ సంజెపడిన జీవితంలో తను పుట్టిపెరిగిన వూరువదిలి వేరే రాష్ట్రానికి వలసవెళ్ళి తను బాముకునేదేముంది? జయాభాభి వెళ్ళేప్పుడు విమలను కౌగలించుకుని కళ్ళమ్మట నీళ్ళు పెట్టుకుంది.

"విమ్మీ! ఇన్ని రోజులూ పాలూ నీళ్ళల్లా కలిసిపోయాము. మా బంధుబలగం అంతా అటువెంపు వున్నారు. మీ అన్నయ్య రిటయిరయి పోయినారు నిన్ను మళ్ళీ ఒంటరిగా వదలాలంటే మాకు మనస్సు ఒప్పటంలేదు. నీవు రానంటే నాకు మనస్సు కష్టంగా వుంది" అంది.

"మా మీద నమ్మకం లేదా బేటీ!" అన్నాడు పన్నాలాల్.

"నా రక్తంపంచుకు పుట్టిన వాళ్ళకన్నా మీరే ఎక్కువ నాకు జీవించవచ్చుననే ఆశకలిగించారు. దాదా! మిమ్మల్ని నమ్మకపోతే, నామీదనాకే నమ్మకం లేదన్నమాట! కాని 'అంత దూరం మీతోవచ్చి అక్కడే సెటిలయి పోవాలంటే నాకు భయంగా దిగులుగా వుంది. అంతకన్నా మరేమీలేదు" అంది విమల. రోజుకో లెటర్ వ్రాయమని కన్నీళ్ళతో కోరుతూ విమలకు అన్ని విధాల రక్షణ కట్టుదిట్టంచేసి తమ ప్రాంతానికి వెళ్ళేరు. పన్నాలాల్ దంపతులు ఒక వారం పదిరోజులు వాళ్ళు దూరం అయిన వెలితి అనుభవించినా క్రమక్రమంగా ఒంటరితనానికి అలవాటు అవుతోంది విమల.

విమలకు చిన్నతనం నించీ ఏది కావాలంటే అది పంతంపట్టి తెప్పించుకుని అలవాటు అయింది. అందరికి ఆఖరిపిల్ల అవటంతో పెద్ద ఐశ్వర్యవంతులు కాకపోయినా విమల కోరికలన్ని నిమిషాలమీద తీర్చే అలవాటు చేసారు తల్లి దండ్రులు. ముఖ్య కారణం చిన్నపిల్ల అవటం. అయిదారేళ్ళవరకూ లివర్ జబ్బుతో బాధపడటం వల్ల వున్నంతలో అపురూపంగా చూసేవారు. నల్లగా పీలగా పీచుజుట్టుతో వున్న విమల పసితనంలో పెద్ద ఆకర్షణీయంగా వుండేదికాదు. అందుచేత వదినలు అట్టే ఆ పిల్లను చేరనిచ్చేవారు కాదు. అందుకనే విమల ఎప్పుడూ తల్లిచుట్టూ తిరుగుతూ అమ్మకూచి అయింది. ఆవిడ కూడా అస్తమానూ భర్తతోనూ కోడళ్ళతోనూ పోట్లాడుతూ ధుమధుమలాడుతూ వుండేది. ఎన్నో మందులు ఇప్పించగా



ఇప్పించగా పద్దెనిమిది సంవత్సరాలకు రజస్వల అయ్యింది విమల. ఇంక ఫరవాలేదు. మామూలుమనిషి అయ్యింది అని సంతోషించింది విమల తల్లి వీరమ్మగారు!

ఆ రోజుల్లో ఇప్పట్లా చదువులూ ఉద్యోగాలకి ప్రాముఖ్యత వుండేదికాదు. ఆడపిల్లలకి పెళ్ళే ముఖ్యంగా భావించేవారు. అందువల్ల విమలకు శ్రద్ధగా చదువు సంధ్యలు అబ్బలేదు. తొమ్మిదో క్లాసు మూడుసార్లు తప్పటంతో విసుగువేసి స్కూల్‌కి వెళ్ళటం మానేసింది ముగ్గురు ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు చేసేసరికి వీరమ్మగారికి వయసుమీదపడిపోయింది. మగపిల్లలంతా ఉద్యోగాలతో సంసారాలలో స్థిరపడ్డారు. విమలకి ఆఖరుపిల్ల కనుక అల్లారుముద్దులు గారాలు ఎక్కువ చూపుతున్నారని అక్కలు అనుకునే వారు. ఇంక అన్నలు దీనికెప్పుడు పెళ్ళి చేసేసి వున్న కాస్తనేలా నలుగురికి తలకో బారెడూ వ్రాసిపడేస్తారా అని ఎదురుచూసేవారు. వీరమ్మగారు సంబంధాలు వెతకడం విమల వ్యత్తురాలయినాక ప్రారంభించింది. అప్పటికే విమల వయస్సు ఆడపిల్లలు ఇద్దరు ముగురు పిల్లల తల్లులు అయ్యేసరికి విమలకు శారీరక లోపం ఏదో వుందనీ అందువల్లే రజస్వల ఆలస్యంగా అయినాదనీ-బంధువుల్లో వదంతులు పుట్టేయి తమ వెనకాతల తమని గురించి ఏమని చెప్పుకుంటున్నారో వినిపించుకోని వీరమ్మగారు రెండో సంబంధం వాళ్ళు ఇద్దరు ముగ్గురు వచ్చినా, రెండెకరాల పొలం దాని పేరున వ్రాస్తున్నాం. అమ్ముకుంటే నలభయివేల రూపాయలు వస్తాయి. ఇంత ఆస్తి ఇచ్చుకుంటూ రెండోపెళ్ళి సంబంధం చేస్తానా! అంటూ దాటవేసారు. ఒకరోజు రెండు రోజులు క్రమంగా వారాలు, నెలలు, సంవత్సరాలు దాటుతున్నాయి. వీరమ్మగారి వరాన్వేషణ ఫలించలేదు. విమలకు నచ్చిన వరుడూ ఆమెని మెచ్చిన వరుడు దొరకలేదు.

ఎవడికో ఒకడికిచ్చిచేయక ఎంపికలే

మిటమ్మా! అదేమన్నా రంభా ఊర్వశా!' అన్నాడు గజపతి. ఒకసారి విసుగ్గా!

ఈ వయస్సు ముదిరిన దానిని ఎవళ్ళు కట్టుకుంటారు. మా బావమరిది వున్నాడు కొంచెం కాలు అవుడు అనుకో! నలుగురు పిల్లలుండేనేం! ప్రైమరీస్కూల్ టీచర్ వుద్యోగం వుంది. ఇల్లు వుంది. నేను వెళ్ళి చెప్పటమే తరువాయి. ఓ.కె అవుతుంది. సంబంధం! పిల్లలా-పెద్దవాళ్ళిద్దరూ ఆడపిల్లలు. పెళ్ళిళ్ళు అయితే అత్తవారింటికి వెళ్ళిపోతారు. మగపిల్లలిద్దరూ. రత్నమాణిక్యాల్లాంటివాళ్ళు - మంచి బుద్ధిమంతులు. ఇంక దీనికి పిల్లలు పుట్టకపోయినా ఫరవా లేదు. కీడెంచి మేలెంచమన్నారు. దీన్ని అందరూ మాచకమ్మ అనుకుంటున్నారు అన్నాడు యోగీశం. నెమ్మదిగా తల్లితో, గుసగుసగా.

వీరమ్మగారి మనస్సు కలుక్కుమంది. నిజానికి విమలలో శారీరకంగా ఆరోగ్యంలోపం ఏమీ లేదు. ఎలా ప్రచారమయిందో ఈ వార్త ప్రచారమయింది. అన్నలంతా లోకువ చేస్తున్నారు. అక్కలు కూడా రంగంలోకి దిగారు నలుగురూ చేరినప్పుడు విమలదే సమస్యగా చర్చించేవారు. "ఇంకా దీనికి పెళ్ళిప్రయత్నం ఎందుకమ్మా? ఆ మడి చెక్కమీద ఆదాయంతో దానిబ్రతుకు వెళ్ళ మానిపోతుంది. మేమంతా లేమూ'. దానికి ఎవరి దగ్గర వుండాలనిపిస్తే వాళ్ళ దగ్గిరే వుంటుంది." అంది పెద్దక్క ఓదార్పుగా ఆవిడ అప్పటికే ఇద్దరు కూతుళ్ళకి పెళ్ళిళ్ళు చేసింది.

"అందరూనవ్వుతున్నారు. మావూళ్ళో ముప్ఫయ్ ఏళ్ళు వచ్చినా మీ చెల్లికింకా పెళ్ళి చూపులేనా? అంటూ. వాళ్ళు నలుపనీ. పీళ్ళు పొట్టి అనీ, కాలంలో వచ్చినవన్నీ వెళ్ళగొట్టావు. చేజేతులా నువ్వే దానికి కళ్యాణయోగం దూరం చేశావు. ఇంకనైనా నోరు మూసుకుని వుండు. అనా, కట్నా ఏదో ఇంత ఏర్పాటు చేసావు కదా!" అంది రెండో అక్క తల్లిని దుయ్యబడుతూ.

"చిన్నప్పుడే అవ్వాలి కాని వయసు ముదిరితే పెళ్ళిళ్ళు అవటం కష్టం. అందునా ఈ రోజుల్లో అందరూ ఉద్యోగస్థులంటే ఎక్కువ ఇష్టపడుతున్నారు. చదువయినాచదువుకోలేదు ఇది" అంది మూడో అక్క. ఆమెకూతుళ్ళంతా చదుకొని ఉద్యోగాలు చేస్తున్నారు. వీరమ్మగారికి దిక్కుతోచ లేదు. విమల దిగులులోనే ఆమె మంచం పట్టింది. ఆ రోజుల్లోనే పన్నాలాల్ కుటుంబంతో విమలకు పరిచయం అయింది బంధువుల భాష్యాలతో విసిగిన విమలను వాళ్ళ స్నేహం సేద తీర్చింది.

"ఉన్నది కరిగించుకు తింటె ఎన్ని రోజులు వస్తుంది? ఏదన్నా బిజినెస్‌లో త్రిప్పుకుంటే కొంచెం డబ్బు పెరుగుతుంది" అంటూ పన్నాలాల్ విమల అంతా అమ్మి బిజినెస్‌లో పెట్టాడు. తల్లి పోయిన కొత్తలో రెండు మూడు సార్లు గజపతి, యోగీశం, రాజా, చిట్టిబాబులు విమల వద్దకు వచ్చేరు. ఏదో అవసరం వచ్చిందని డబ్బు సర్దమని వచ్చేరు. కాని విమల ఒక్క కాసి కూడా వాళ్ళకు విదప లేదు, "నా పిల్లని దగ్గరుంచుకుని చదివించుకోవే! ఒక్కదానివీ ఏం ఉంటావు?" అని అక్కలు అడిగారు ఒకళ్ళ తర్వాత ఒకళ్ళుగా.



"నాకు నేనే చేసుకోలేను ఆ పిల్లలకు ఏం చేస్తాను?" అని తప్పించుకుంది. రోజు రోజుకీ విమల ఆస్తి అభివృద్ధి పొందించుతున్నారు పన్నాలాల్ దంపతులు. ఎక్కువ 'టయిం' వాళ్లతో గడపటంతో లోకంలో చాలా రకాల వదంతులు వ్యాప్తి లోకి వొచ్చేయి. పన్నాలాల్ కన్నా జయా భాభీకి ఈ మాటలు ఎక్కువ వినిపించజొచ్చాయి. పన్నాలాల్ పచ్చగా పొడుగ్గా దృఢంగా వుంటాడు. జయాభాభీ తెల్లగా సన్నగా పొట్టిగా వుంటుంది. విమల దృఢంగా వుంటుంది. జయా భాభీ తరపు బంధువులకి విమల ఆ ఇంటిలో చనువుగా మసలటం వెగటుగా వుండేది. ఏదో తిరకాసు ఉంది. ఆంధ్రా పిల్లకు ఈ ఇంటిలో ఇంత ప్రముఖ స్థానం ఏమిటి లేకపోతే?" అనుకున్నారు.

"ఏమిటీ ఆవిడ ఎవరు? మీ అయనతో మరీ ఇంత చనువుగా వుంటోంది!" అన్నారు దూరపుబంధువు.

"మాకు తెలిసున్న అమ్మాయి.. ఆమె ఆస్తులన్నీ మావారు చూస్తున్నారు" అంది జయా భాభీ.


"ఆస్తులు చూస్తేమటుకు ఇంట్లో పెట్టుకోవాలా! ఎక్కడోన్నె విడిగావుంటే సరిపోతుంది. మనవాళ్ళంతా 'పన్నాజీ' ఆంధ్రాని ఇంట్లో తెచ్చివుంచేదని చెప్పుకుంటున్నారు. కావల్సివస్తే వేరే అద్దె పెట్టుకుని నెలకో వందో యాభయ్యో పడేస్తే మనకంత అగౌరవం వుండదు" అన్నాడు. తలనెరసిన ఒక వృద్ధుడు. ఆయన కాలంలో వుండగా, ఇంట్లో పనిమనిషితోనో, వంటమనిషితోనూ కూడా సంబంధం పెట్టుకున్నాడు. భార్య ఏమన్నా అంటె చావకొట్టి వీధిలోకి గెంటెస్తూ వుండేవాడు. డబ్బు పీనాసితనం వుండబట్టి కోటికి పడగఎత్తి ఐశ్వర్యవంతుడయినాడు. జయాభాభికి వళ్లు చిర చిర మండింది.

"అదేమిటి బాబా! అలా అంటారు? ఆమెకు మేమేమీ పెట్టుపోతలు జరుపక్కర్లేదు. కేవలం పరస్పరం స్నేహం కొద్దీ వుంటున్నారు. వేరేగా వుండకలరు. కాని వంటరిగా ఎందుకు వుండటం అని నేనే మాతో వుండమన్నాను. మీ అల్లుడు తరుచు కాంప్‌లకు వెళ్లిపోతూ వుంటారు. మనిషితోడు వుంటుంది. అందులోనూ ఆడవాళ్ళకు ఆడతోడు వుంటేనేమంచిది అని నా అభిప్రాయము. మీ అల్లుడి గురించి మీకు తెలీదా? అంది. కొంచెం కోపంగా.

"నలుగురు పిల్లలతో నాదారువయిపోయేవు ఇంట్లో ఇంకో ఆడది పూలచెండులా కనపడుతోంటె ఋశ్యశృంగుడైనా వూరుకోలేడు." అంది ఒక వరసైన ఇల్లాలు. నవ్వుతూనే అంటించింది ఒకమాట.

ఋశ్యశృంగుడిలా ఎవరూ కంటపడకుండా పెరిగితే ముందు ఎవరుకనపడితే వాళ్ళవెంట పడుతారు. ఆకలి కడుపులతో నకనకలాడే పిల్లలు రోడ్డుమీద విసిరేసిన ఎంగిలాకుల్లోని తినుబండారాల కోసం వెంపర్లాడుతారు పళ్ళరసాలతో, పాలబువ్వలతో పెరిగేపిల్లలు నవకాయ పిండి వంటలతో భోజన పళ్లెం ఎదురుగ్గా వుంచినా చూసి చూసి తనకి నచ్చిన ఫలహారాన్నే ఎంచుకుంటాడు. మా వారి మంచి చెడ్డలు నాకు తెలుసును. అందుబాటులోలేక నిగ్రహం పాటించటంకంటె






అవకాశాలు అందివచ్చినా, నిగ్రహం పాటించ కలగటమే మనిషి శీలసంపదకు ఉత్తమ నిదర్శనం" అంది జయాభాభి చిర చిర లాడుతూ.

"ఇల్లాంటి ఆడవాళ్ళను చాలమందిని చూసేము ఆస్తికలుస్తుందని, భర్తకి అలవాటుచేసి వుంటుంది. జయాభాభి. ఈ మధ్య ప్రతీ ఆడవాళ్ళు, అపరవాసవదత్తలై పోయేరు" అన్నారు. చదువుకున్న సంసారిణులు. జయాభాభీ పన్నాలాల్ దంపతులు. ఈ పిల్లి అరుపులకు బెదిరిపోలేదు. ఈ వక్రపదంతులని విమల చెవులదాకా రాకుండా జాగ్రత్తపడ్డారు. విమల ఆస్తి క్రమక్రమంగా పెరుగుతూంది. పూర్వం వున్నా చిన్న పెంకుటింటిని విప్పేసి చిన్న డాబా ఇల్లు వేయించింది.

బిజినెస్ సమర్థవంతంగా—నిర్వహించకు రావటంతో చాలా లిమిటెడ్ కంపెనీల్లో షేర్లుకొన్నాడు పన్నాలాల్. జయాభాభి పన్నాలాల్‌కు ఏవిధమయిన ఆర్థిక అవసరాలు వచ్చినా విమల డబ్బు వాడుకునేవారు. తిరిగి ఆమెడబ్బు బాంకి వడ్డీ కట్టి ఆమెకిచ్చేసేవారు. ఒకటి రెండు సార్లు విమలడబ్బు తీసుకుందుకు నిరాకరించింది. పన్నాలాల్ ఒప్పుకోలేదు.

'బేటీ! ఆర్థికంగా ఎవరికివారు వుండకలిగినప్పుడే ఏ స్నేహమైనా చిరకాలం నిలుస్తుంది. మీకు మేము కేవలం మోరలే సపోర్ట్‌గా మాత్రమే వుండగలం. ఆర్థిక వనరులు వృద్ధి అవుతున్నకొద్ది మనిషి కనీస అవసరాల ప్రమాణాలు కూడా పెరుగుతాయి. మనం ఒకరికొకరం తోడు నీడగా వుండాలంటే ఆర్థికంగా ఒకరికి ఒకరం లోకువ కాకూడదు" అన్నాడు. జయా భాభి పిల్లలుయు.పి.లో చదువుకుంటూ వుండేవారు. సెలవలకు వచ్చినప్పుడు విమల వాళ్ళకి ఏవో బహుమతులు ఇచ్చి పంపుతూ వుండేవి. విమల ఆస్తి వయస్సూ కూడా తొందర తొందరగానే పెరగసాగాయి. అన్న తమ్ములు ఎంత ప్రయత్నించినా విమలని ఆ వూరునించి కదల్చలేక పోయేరు. అక్కలు వచ్చేరు.

"ఎందుకే విమలా! తోడూ నీడాను వదులుకుంటావు! మాకన్నా ఆ గుజరాతీ

### పిచ్చి కళ

పిచ్చి తగ్గిపోయిందని నిర్ణయించుకుని ఓ పిచ్చాసుపత్రి పేషెంట్‌ని డిశ్చార్జ్ చేస్తున్నారారోజు.

"నీకు పూర్తిగా నయమయిపోయింది కదా! మరి బయటికెళ్ళాక ఏం చేద్దామనుకుంటున్నావ్?" అడిగాడు డాక్టర్ పేషెంట్‌ని ఆప్యాయంగా.

పేషెంట్ ఓ క్షణం ఆలోచించాడు.


"నేను ఒకప్పుడు లాయరుని కదండీ! అందుచేత 'లా' ప్రాక్టీస్ మొదలు పెడతాను. లేదా టైపిస్టుగానో, స్టెనోగ్రాఫర్ గానో కొంతకాలం పనిచేస్తాను. అదీ గాకపోతే టీచర్‌గా వర్క్ చేస్తాను. లేదా విమానం పైలట్‌గా కూడా వర్క్ చేయగలను..." ఇందాకా చెప్పి ఓ క్షణం ఆగి మళ్ళీ ఏదో గుర్తు కొచ్చినట్లు హఠాత్తుగా చెప్పాడతను.

"ఆ! అవును! నేను కుక్కపిల్లగానయినా కొంతకాలం గడపొచ్చు! నాకు మొరగటం వచ్చుకదా!"

వాడు నీకెక్కువయ్యేడా! చివరికి ఇంత బ్రతుకు బ్రతికి ఇంటివెనకాతల చచ్చిపోయినట్లుగా కులంగోత్రం లేకుండా వాడెక్కడ దొరికాడే నీకు! ఆ మాత్రం ఈ మాత్రం సంబంధాలు బోలెడు వస్తే తల్లీ కూతుళ్ళిద్దరూ కలిసి చెండనాడుకున్నారు" అంది చిన్నక్క.

"ఎక్కడా దిక్కులేకపోతే అక్క మొగుడే దిక్కు అని నేను పనికిరాకపోయేనా మీ చెల్లెలికి! డబ్బంతా పట్టుకు వెళ్ళి వాడి మొకాన్న పెట్టి వాడితో కులుకుతూంది? అని ఒకటె చెండుకు తినేస్తున్నారు మీ బావ నన్ను! చివరికాలంలో వాళ్ళు నిన్ను చూస్తారా! ఆ కంపెనీ అని ఈ కంపెనీ అని డబ్బంతా అటు తిప్పి ఇటు తిప్పి చివరికి నష్టం చూపెట్టి నీకు బొప్పణం చేసేస్తారు. అసలు గుజరాతి సేట్‌లకు దయా దాక్షిణ్యాలు వుండవు. డబ్బే ముఖ్యం. వడ్డీ కట్టలేకపోతే మంగళ సూత్రాలయినా అమ్మేయించి డబ్బు వసూలు చేయిస్తారు తెలుసా నీకు!" అంది మూడో అక్క.

కొన్ని రోజులు వీళ్ళమాటల్లోని సారాంశం బోధపడలేదు విమలకు. బాగా ఆలోచించగా ఆలోచించగా వీళ్ళకు తన సుఖ సంతోషాలకంటె తన డబ్బు ఎక్కడ పన్నాలాల్ కుటుంబం దక్కించుకుంటారో అనే యావ ఎక్కువ వున్నట్లు తట్టింది. నిజానికి తను అందరికంటె చిన్నది. వాళ్ళకి తనమీద ఏమాత్రం ప్రేమ, బాధ్యత వున్నా తన వంటరి తన్నాని అలుసుగా తీసుకుని తనమీద ఈ మాటల యుద్ధం ప్రకటిస్తారా? అన్నలు మటుకు అన్నలు తమ ఆడపిల్లలకు వరసవారీగా చదువులు చెప్పించి, మంచి మంచి సంబంధాలుచూసి ఇరవయి సంవత్సరాలు దాటకుండా పెళ్ళిళ్ళు చేసారు. ఒక్కరోజయినా తమకొక చెల్లి వున్నాదన్నీ బాధ్యతతో తల్లి తండ్రులకి సాయంగా ఒక మంచిమాటన్నా చెప్పారా! పై పెచ్చు వదినగార్లతో కలిసి తనని వేళాకోళం చేయటం కూడానూ. "నీ అందానికి ఎవరో రాజకూమారుడు వస్తాడనుకోకు. దేనికో దానికి తలవొంచుకోవాలి. లేకపోతే వృద్ధ కన్యగా మిగిలిపోతావు." అంటూ ముందే శాపనార్థాలు పెట్టేవారు. ఇప్పుడు తనకి లోటేమిలేదు. పెళ్ళికాలేదు. పెళ్ళికాలేదు. అంటూ అందరూ అన ఎదుట బోలెడు సానుభూతి చూపెట్టటం చాటుగా ఎవర్నో మరిగే వుంటుంది. లేకపోతే ఎలా వుంటుంది? అంటూ పురాణం చెప్పుకోవటం. వయస్సు ముదురుతూన్న కొద్దీ విమలకు తనకి పెళ్లికాలేదనే దిగులు తనంతట తనే చిత్రంగా మాయమయ్యింది. డబ్బు పెరగటంతో పాటు మనిషిలో నిరాశ పిరికితనం పారిపోయాయి. పెళ్ళికాలేదనే దిగులు తనకెందుకు? అసలు పెళ్ళిళ్ళు చేసుకున్నవాళ్ళు ఎన్నెన్ని ఈతిబాధలకు గురి అవుతున్నారు? పెళ్లి కాగానే భర్తపోయిన వాళ్లా, లేక ఏదోవంక పెట్టి భర్తలు ఒదిలేసిన వాళ్ళా బ్రతకటం లేదా! వాళ్ళకి అక్కర లేని సానుభూతి మొసలి కన్నీళ్ళు అవివాహిత స్త్రీలపట్ల ఎందుకు ప్రవర్శించటం? కుటుంబంతో వున్నా ఒక అవివాహిత చనువుగా ఆ ఇంటిలో మసలితే ఇంక ఆ ఇంటిలో ఎవరికో ఒకరికి ఈ అమ్మాయికి నీచ సంబంధం వుందనుకోవటమేనా?




లోకం, నిబంధనలు ఎవరి సులువు కోసం వారు ఏర్పరచుకున్నవి. ఒకప్పుడు పదేళ్ళ లోపు అమ్మాయిలను వివాహం చేయకపోతే కొంపలంటుకుపోయినట్లు గోల పెట్టేవారు. ఇప్పుడు గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ అయ్యేక పెళ్ళిళ్ళు చేస్తున్నారు. నలభయి ఏళ్ళ క్రితం దాకా ఫారిన్ కంట్రీస్‌కి వెళ్ళివచ్చిన కుటుంబీకులతో సహపంక్తి భోజనాలు కానీ వివాహ నిర్ణయాలు కానీ చేయటానికి ముందుకు వచ్చేవారు కాదు. ఇప్పుడు ఫారిన్ రిటర్న్‌డ్ ఫామిలీలతో సంబంధాలు చేయటానికి ముందుకు దూకుతున్నారు జనం. మార్పులు ఎన్నెన్నో సాంఘిక నిబంధనలని సడలిస్తూ వస్తూనే వున్నాయి. కాని చాలా స్లోగా వాటికి అలవాటు పడుతున్నారు జనం. విమలకి తల్లివున్న రోజుల్లో, అప్పుడప్పుడూ మనస్సులో తనకీ పెళ్లి కావాలనీ, భర్తతో కాపురం చేయాలనీ, పిల్లల్ని కనాలనీ తహతహలాడేది. కాని ఎవరికో ఒకరికిచ్చి చేసేయమ్మా! నా గురించి ఇన్ని ఎంపిక లెందుకు? అనే సాహసం చేయలేకపోయేది. అమ్మ నా గురించి మంచి సంబంధాలు వెతుకుతోంది. తనకు బావగార్లకన్నా ఎక్కువ హోదావున్న భర్తని తేవటానికి అమ్మ తాపత్రయ పడుతూంది, తన సంసారం అన్నల అక్కల సంసారాలకన్నా ఎక్కువ స్టేటస్‌లో వుంటుంది. అన్న


తృప్తితో తల్లివెనకాతలతోకలా తిరిగేది. తల్లి విమలకి డబ్బు అయితే ఇవ్వగలిగింది కాని ఆమె కోరుకున్న విధమయిన జీవితం ఆమెకి సమకూర్చలేకపోయింది. విమలలో వయస్సుకు సంబంధించిన కోరికల ఉధృతం తల్లి వుండగానే తగ్గిపోయింది. ఇప్పుడీరోజుల్లో చాలామంధి ఏదో ఒక కారణంగా అవివాహితలుగా బ్రతుకులు గడపటం చూసేక ఆరోజుల్లో తను ఎందుకు మానసికంగా పెళ్ళిచేసుకోలేదనే దిగులుతో కృంగిపోయిందో తల్చుకుంటే సిగ్గువేసేది. పెళ్లి అనేది స్త్రీ జీవితానికి తప్పనిసరి కాదని తెల్సుకుంది. పెళ్ళికాకపోయినా ఆర్థికపరంగా ఒకళ్ళమీద ఆధారపడకుండా వుంటె తమ బ్రతుకుల్లో అపశృతులేవీ వుండవు. ఒక వ్యక్తి జీవితంలో సెక్స్ అనేది చాలా స్వల్పకాల పరిమితికే లోబడి వుంటుంది. సెక్స్ అనుభవం కోసమే పెళ్ళిచేసుకుని తప్పనిసరి మర్యాదలకు లోబడి జీవితం అంతా కృంగికృశించిపోయి మానసిక అశాంతితో గడపటం కంటె, తనదంటూ ఒక అభిరుచి, వ్యక్తిత్వం ఏర్పరుచుకుని పదిమందిని తనే పోషించగల స్థితికి ఎదిగి జీవితం గడప కలగటంలో ఏదో ఒక అనిర్వచనీయమైన ప్రశాంతి ఉన్నతత్వమూ వుందని గ్రహించింది. ఒక స్థితిలో పన్నాలాల్, జయాభాభి కుటుంబం యొక్క అలంబన ఆమెకి కావలసి వచ్చింది. ఇప్పుడు ఆమె జీవితం నిశ్చల కాసారంలా వుంది. ఎటువంటి పెనుగాలులు వీచినా ఆ కాసారంలో అలజడి తరంగాలు పెల్లుబుకవు. గట్టు దాటి రావు! అందుకనే జయా భాభీ పన్నాలాల్ వెళ్ళినా నేను ఒక్కర్తినే వుండగలను ఫరవాలేదు అనుకుంది. వాళ్ళు వెళ్ళిన రెండు మూడు నెలలకు అన్న తమ్ములకు అక్కలకు వార్తలుఅందాయి. అందరూ తెక్కలు కట్టుకు వొచ్చేరు. పెద్దతనంలో వాళ్ళని రావద్దనే సాహసం చేయలేదు. పోనీ రానీయి అనుకుంది. కాని వాళ్ళ ధర్మ పన్నాలూ, నీతివాక్యాలూ వింటుంటే వాళ్ళందర్నీ చీపురు తిరగవేసి కొట్టాలన్నంత ఉక్రోషం ముంచుకువచ్చింది.

"ఎంతయినా మనకులమా గోత్రమా! భార్యసంసారం వున్నవాడు. నిన్నుతుది దాకా చూస్తాడని ఎలా నమ్మావు?" అంది చిన్నక్క. "అయిన వాళ్లం తోబుట్టువులం. చెడ్డయినా పడ్డయినా మాకు తప్పుతుందా! పాడు వదిలేసిపోయేదని తెలియగానే మీపదిన బయల్దేరేదాకా నన్ను నిలవనీయలేదనుకో ఆఫీసుకి సెలవు చీటీ కూడా తనే వెళ్ళి ఇచ్చి వస్తానంది" అన్నాడు చిట్టిబాబు.

"ప్చ్! పాపం వ్రతం చెడినా ఫలం దక్కాలని. అన్నాళ్ళ స్నేహంలో పోనీ పాపం ఒక కాయ అన్నా కాయ లేదు. ఎవరో ఒకరు పెద్ద కాలంలో ఇన్ని నీళ్ళు కాచి పోద్దురు." అంగలార్చింది చిన్న వదినగారు. అంటే వీళ్ళు కూడా తనకీ పన్నాలాల్‌కీ.... ఛ ఛ! విమలకు ఈ వయస్సులో కూడా సిగ్గువేసింది. ఆయనెక్కడ మేరువులాంటి మనిషి! వాళ్ళది అన్యోన్య దాంపత్యం! నలుగురు పిల్లలున్న సంసారం. తనేమన్నా అందకత్తా! కాదని తన వాళ్ళే అనేవారు. వయిస్సు మీద పడి శరీరం ఎండిపోయి కొరకంచు రంగులో వున్నా








తనని ఎవరయినా ఎందుకు ఆశిస్తారు? పోనీ ధనవంతురాలా అంటే అదీ లేదు. ఇప్పుడంటే వాళ్ళూ, తానూ ఒకళ్ళకి ఒకళ్ళు తోడుగా వుండటం వల్ల ఆయన బాధ్యత వహించి తన డబ్బు రూపాయిని పది రూపాయలుగా పెంచాడు. కనుక అందరి కళ్ళు మెరమెరలాడుతున్నాయి. ఈ డబ్బంతా తనని ఉంపుడుకత్తెగా భావించి ఆయన ఇచ్చేదనీ ఆయనవాళ్ళూ తన వాళ్ళూ అనుకుంటున్నారన్నమాట! అదీ నిజమే. తనకి చదువు సంపాదన లేదు. ఇంత ఆస్తి చేరవేసింది అంటే వాళ్ళు ఇచ్చిందనే అనుకుంటారు. లోకంలో నూటికి తొంభయి మంది అవినీతి వల్ల, మోసం వల్ల ఆర్జించిందే తప్ప కష్టార్జితం వల్ల కూడ వేయటం ఉన్నది జాగ్రత్త పెట్టుకుని "ఊర్జితం" చేసుకుని పెద్దవాళ్ళవటం చేతకానివాళ్ళే! "యద్భావం తద్భవతి!" అని వాళ్ళలా వుండే ఇతరులుకూడా అల్లానే వుంటారని అనుకుంటారు. తప్పేమి వుంది? విమల వాళ్ళ వ్యాఖ్యానాలకి ఏమీ మాట్లాడలేదు. కాని వాళ్ళతో వెళ్ళటానికిమటుకు అంగీకరించలేదు.

"మీకు ఎవరికీ నా యింట్లో వుండాలని ఉంటే వాళ్ళు మీకు నచ్చినన్ని రోజులు నాతో ఉండండి. నాకేమీ అభ్యంతరం లేదు. కాని నేను మటుకు మీ ఇళ్ళకు వచ్చి వుండను" అంది.

"నాకు తెలుసును మీరెందుకు రావటంలేదో! మీ అమ్మగారు పోయినప్పుడు మిమ్మల్ని తీసుకువెళ్ళలేదని మీకు మనస్సుకు కష్టంగా ఉన్నట్లుంది. అప్పటికే మీరు 'ఆయన'తో మసలుతున్నారని పుకార్లు వచ్చాయి. ఆ స్థితిలో మిమ్మల్ని ఆయన నించి వేరు చేసి ఎందుకు తీసుకు వెళ్ళటం అని మేమే సంశయించాము" అంది పెద్ద వదిన.

"మేము ఒకదారి మీకు చూపలేక పోయేము మీరే ఒక దారి వెతుక్కున్నారు. మళ్ళీ ఆ దారికిప్పుడు మేమంతా అడ్డు రావటం ఎందుకని కొన్నాళ్ళయినా సుఖపడతారని మేము వూరుకున్నాము. అంతే కాని మిమ్మల్ని మీ ఖర్మానికి వదిలేయాలనీ మేమెవళ్ళమూ అనుకోలేదు. మేమూ పిల్లా జెల్లాతో సంసారం చేస్తున్న వాళ్ళమే!" అంది చిన్న వదిన. కళ్ళుకూడా చెమర్చాయి ఆమెకి.

విమలకు మనస్సు కలుక్కుమంది. నిజంగా పిల్లా జెల్లాతో సంసారం చేసుకునే వాళ్ళయితే ఎదుటి మనిషిని ఇంత హీనంగా అంచనా వేస్తారా! రధాల్లా ఇంత మంది అన్న తమ్ములుండీ వాళ్లు నిరాధారురాలిని చేయాలని చూస్తుంటే ఆదుకుని ఒక్కొక్క వ్యక్తిత్వం కల్పించిన వ్యక్తికి అభివందనలు తెలుపటం పోయి అభిశంసించడం. ఎలాంటి సంస్కారం! తమరు చేయలేని పనులు ఇతరులు చేస్తే దానికి ఏదో నీచపు రంగు పులిమితే కాని వీళ్ళకు తృప్తిగా ఉండదు కాబోలు. పోనీ ఏదో వచ్చారు కదా అని మర్యాదగా చూస్తుంటే తన ఇంట్లో తిని తననే ఏదో అపవిత్రురాలు కింద మాట్లాడుతున్నారు. తను అగౌరవ, అవమాన, అపవిత్ర అయివుంటే మరి తన ఉనికి వారి కుటుంబాల సాంఘిక స్థితిని ఇంకా దిగానాశిల్ల చేయదా? ఎందుకు పాపం వాళ్ల గౌరవనీయమయిన కుటుంబాలలో తను చేరి వాళ్ళ సాంఘిక ఉన్నతిని క్రిందికి దిగజార్చటం!

ఈ మాటలే అంటె విమల కుటుంబ సభ్యులు అందరూ బిక్క మొఖాలు వేశారు. ఈ సవాల్‌కి ఎదురు లేదు ఇంక? "వస్తూ ఉండండి రావద్దని అనటం లేదు. కాని జరిగిన దానికి లేని రంగులు మాత్రం పూయకండి" అంది విమల. కాని ఒక నిర్ణయం మటుకు మనస్సులో గట్టిగా చేసుకుంది ముందు ముందు తను ఒక హాస్టలులాంటిది నిర్వహించాలి. ఒంటరిగా మిగిలిన స్త్రీలు తమ సంపాదనలతో రిటయిరయిన స్త్రీలు తమ పెన్షన్‌తో హాయిగా తృప్తిగా కలిసి మెలసి జీవించాలి. వాళ్ళకి ఒక ఓపెన్ ఎయిర్ థియేటర్ కట్టించాలి. రిటయిరయిన స్త్రీలు ఎవళ్ళ హాబీలను వాళ్ళు అభివృద్ధి చేసుకుంటూ సరదాగా సంతో


# వాల్మీకి రామాయణము




రచన: ఉత్పల వేంకట రంగాచార్యులు.

ఆదికవి వాల్మీకి దివ్యదృష్టితో చెప్పిన రామాయణం శ్రీ వాల్మీకి రామాయణంగా అంతటా పేరు పొందింది. వేదవేద్యుడైన శ్రీమహావిష్ణువు అసుర సంహారమునకై దశరథ నందనుడుగా ప్రత్యక్ష మానవ ఆదర్శ అవతారుడైనాడు. వచన రామాయణంగా మీముందు రిభాగములుగా వెలువడినది. మూడురంగుల ముఖచిత్రం.

ముద్దాము లేనిదే ఆర్డరు పంపబడదు. పోస్టేజి అదనం. వెల: 130/-

టాగూర్ పబ్లిషింగ్ హౌస్
కాచిగూడ క్రాస్ రోడ్, హైదరాబాద్-27.




షంగా సుఖంగా కాలం గడపాలి. ఆ హాస్టల్‌కి పేరు కూడా నిర్ణయించింది "జయా నికేతన్" అని. ఎంత మంది లోకుల పలుకాకి కూతలకు నదరకుండా బెదరకుండా తన భర్తని పూర్తిగా నమ్మి తనకు మనసారా చేదోడు వాదోడుగా నిలచిన 'జయా భాభీ'కి విమల తల్లికన్నా ఎక్కువ విలువ గౌరవము ఇస్తుంది. ఆ నిర్ణయం ఇంకా పైకి చెప్పలేదు.

ఎన్ని రకాలయిన అవమానాలనయినా సహించి బ్రతికి పదుగురికి ఉపయోగపడే పనులు చేయటంలో కూడా జీవిత సాఫల్యం వుంటుంది. అని తను నిరూపించాలి. ఒకప్పుడు అందరూ నవ్వుకునే విధంగా పాపం ఆపిల్ల పెళ్లి చదువూ వుద్యోగం లేకుండా మిగిలిపోయింది. అని సానుభూతి చూపే విధంగా వున్న తనజీవితం ముందు రోజుల్లో ఆవిడ చలవ వల్ల మేమంతా నిష్పూచీగా బ్రతుకుతున్నాం అని పదిమంది మెచ్చే విధంగా నడుపుకోవాలి. అనుకుంది విమల. తనలాంటి వాళ్లకి తనే ఒక వెలుగు బాటచూపాలి పెళ్లిళ్లూ కాకపోవటం ఘోరమైన నేరంఏమీకాదు తల్లితండ్రుల అసమర్థత వల్ల పెళ్లి కూతుళ్ల గొంతెమ్మ కోరికలవల్ల అన్నదమ్ముల స్వార్థపరత్వంవల్ల, చాలామంది అవివాహితలుగా మిగిలిపోతున్నారు. యవ్వనోద్రేకం నైతిక విలువల్ని జయించినచోట కొంచెం పతనం కూడా కాక తప్పదు కాని తమనితాము నిగ్రహించుకుని జీవితం అంటే సెక్స్ అనుభవము ఒకటేకాదని ఇంకాఎన్నెన్నో మంచి విలువయిన పనులతో నలుగురిలో నిలబడవచ్చుని గ్రహించుకోవాలి అప్పుడే విమల నిర్ణయం, సర్వజన హితం అవుతుంది. విమల ఈ వయస్సుకి ఈమనస్సుకి ఎదగటానికి ఎన్నెన్నో కఠోరమయిన పరీక్షలని ఎదుర్కొంది. ఒకొక్కప్పుడు తల్లి తండ్రుల మీద కోపం వచ్చేది, ఒకోక్కప్పుడు అక్కల దగ్గరకి వెళ్లిపోదామా అన్పించేది. ఆవేశం ముందుకు తోసినప్పుడు ఆలోచనవెనక్కి తీసేది ఒకటికి పదిసార్లు తర్కించుకునేది. వయస్సుని అధిగమించటానికి ఒక్కొక్కప్పుడు 'ఎన్నెన్నో ఆలోచనలు వచ్చేవి. ఎవరయినా తనని తీసుకుని దూరంగా వెళ్ళిపోతే బాగుండును అన్పించేవి. ఎలాగో ఆ వయస్సును దాటింది. ఇప్పుడు తనలాటి పరిస్థితిలోకి ఇరుక్కున్న యువతులకు తాను ధైర్యం ఇవ్వాలి. జీవితం పట్ల నూతన దృక్పథం కలుగచేయాలి అనుకొంది. విమల●


మీకు బేబీ/బాబు కావాలా!

ఆపరేషను, ఇతర వైద్య చికిత్సలతో నిరాశచెందిన సోదర, సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవంతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు.. స్త్రీ, పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు. వివరములు ఉచితం.. పోస్టు ద్వారా చికిత్స గలదు.



* ఈ మాసములో స్వయముగా సంప్రదించుటకు

తెనాలి :- గురువారం- ఆదివారం.
విజయవాడ :- మంగళ, బుధ, శనివారములు
మధ్యాహ్నం.. గం.12-00 నుండి సాయంత్రం.. గం. 5-00 వరకు..

శ్రీ నాగార్జున మూలికా కుటీరం.*

రైల్వే స్టేషన్ వద్ద.. రామాలయం వీధి.., తెనాలి - 522 202..
2వ, లైను.. కేదారేశ్వర పేట.., విజయవాడ - 520 003..



అధ్యాత్మిక గ్రంధములు

1. సుందరకాండ ఎందుకు సుందరమైనది? 4-00
2. శ్రీ హనుమద్వ్రత విధానము 3-00
3. శ్రీ హనుమద్విజయము 15-00
4. శ్రీ లలిత కథామాలిక 6-00
5. శ్రీ రాజేశ్వరీ సహస్ర నామాదికమ్ 5-00
6. శ్రీ రుద్రాక్షాదిమాలలు—ఫలములు 5-00

ముందుగా కావలసిన పుస్తకము ధర ఎం. ఒ. ద్వారా పంపిన వారికి పోస్టేజికి వి.పి.పి. పెట్టబడును. వివరములు తెలుసుకొనదలచిన వారు రిప్లైకార్డు వ్రాయవలెను.

ఎస్. ఎస్. లక్ష్మణరావు

కార్యదర్శి : శ్రీ హనుమత్సేవా సమితి

ముదిగంటివారి వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520 011